

# మనం

చిత్తూరు | తిరుపతి

గురువారం 19, జూన్ 2025

4 పేజీలు



## ఈనెల 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



రాయచోటి, జూన్ 18 మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2025 లో భాగంగా ఈనెల 21న రాయచోటి మరియు జిల్లా వ్యాప్తంగా జరిగే యోగా కార్యక్రమానికి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు రాయచోటి కలెక్టరేట్ నుండి సబ్ కలెక్టర్లు ఆర్డీఓ జిల్లా అధికారులు స్పెషల్ అధికారులు మున్సిపల్ కమిషనర్లు తాసిల్దార్లు ఎంపీడీవోలు ఈవో ఆర్డీలు

మండల ప్రత్యేక అధికారులు ఆర్ ఐ లు మండల సర్వేయర్ల వి ఆర్ ఓ లు ఇంజనీరింగ్ అసిస్టెంట్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్ ఎస్పీడీసీఎల్ అసిస్టెంట్స్ ఏఎన్ఎంలు తదితరులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి యోగాంధ్ర కార్యక్రమంలో చేపట్టాల్సిన పనులపై దిశ నిర్దేశం చేశారు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మందితో ప్రత్యక్షంగా రెండు కోట్ల మందితో రాష్ట్రవ్యాప్తంగా యోగా చేసి జూన్ 21న ప్రపంచ రికార్డు నెలకొల్పే విధంగా తద్వారా యోగ ప్రాముఖ్యతను ప్రజల్లోకి మరియు ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లే ఉద్దేశంతో పనిచేస్తున్నదని అన్నారు ఇలా చేయాలంటే ప్రతి ఒక్కరూ ఈ యోగా కార్యక్రమంలో పాల్గొనే విధంగా చూడాలని అన్నారు యోగా సాధన చేయడం వల్ల ప్రతి ఒక్కరూ మానసికంగా శారీరకంగా దృఢమై ఆరోగ్యవంతంగా ఉంటారు యోగ వల్ల ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ ఏర్పడుతుంది జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో దేశ ప్రధానమంత్రి పాల్గొంటారు ఇప్పటికే మండల గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని అలాగే జిల్లా స్థాయిలో యోగ పై శిక్షణ ఇవ్వడం జరిగిందని వారు మండల గ్రామస్థాయిలో కొంతమంది ఉద్యోగులను గుర్తించి శిక్షణలో ఇవ్వడం జరిగిందని ఇప్పటికే వెన్యూలను గుర్తించి యోగ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని అలాగే వెన్యూ ఇన్చార్జిలను నియమించడం జరిగిందని రాబోయే మూడు రోజుల్లో మున్సిపాలిటీ మండల గ్రామ స్థాయిలలో ప్రతిరోజు యోగ కార్యక్రమాలు నిర్వహించాలని అలాగే ప్రతి వెన్యూ నందు 150 మందికి తగ్గకుండా చూసుకోవాలని అలాగే ఇప్పటికే చాలామంది పేర్లు రిజిస్టర్ చేసుకోవడం జరిగిందని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి యోగ జరిగే ప్రదేశాన్ని యోగ నిర్వహించే సమయాన్ని వారికి తెలియజేసే విధంగా చూడాలని అలా చేస్తే యోగ జరిగే ప్రదేశం వారికి తెలుస్తుందని జూన్ 21వ తేదీన యోగాంధ్ర-2025 ప్రోగ్రాంను విజయవంతం చేయడానికి వీలవుతుందని అన్నారు అలాగే జూన్ 21వ తేదీన జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి ఉదయం 7 గంటల నుండి 7.45 గంటల వరకు విశాఖపట్నం నందు నిర్వహించడం జరుగుతుందని అదే సమయానికి జిల్లా స్థాయిలో యోగాంధ్ర కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కార్యక్రమం జరుగుతున్న సమయంలో కార్యక్రమంలో పాల్గొన్నటువంటి అందరూ కవర్ అయ్యే విధంగా ఫోటోలను వీడియోలను తీసి యాప్ నందు క్యాప్చర్ చేసుకొని కార్యక్రమం పూర్తయిన వెంటనే ఎనిమిది గంటలకల్లా ఫోటోలు వీడియోలను అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు యోగా కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు జూన్ 19న హార్సిలీ హిల్స్ నందు నిర్వహించే యోగా ప్రోగ్రాంకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని మదనపల్లి సబ్ కలెక్టర్కు సూచించారు ఈనెల 21న జరిగే యోగ కార్యక్రమానికి పట్టణ మండల గ్రామస్థాయిలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులను ప్రతి ఒక్కరిని ఆహ్వానించి పాల్గొనే విధంగా చూడాలని తెలిపారు

జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆర్డీఓ ఏడి సర్వే, డి ఎం హెచ్ ఓ వ్యవసాయ శాఖ ఏడి జిల్లా అధికారులు, స్పెషల్ అధికారులు మున్సిపల్ కమిషనర్లు తాసిల్దార్లు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు



## శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల గోడ పత్రికలు ఆవిష్కరణ

శ్రీకాళహస్తి 18 మనం న్యూస్: శ్రీకాళహస్తి ఆలయ అనుబంధమైన శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాల గోడ పత్రికలు బుధవారం ఆవిష్కరించారు.శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 27వ తేదీ నుంచి జూలై 9వ తేదీ వరకు నిర్వహించినందుకు ఆలయ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించి గోడ పత్రికలలో బుధవారం ఆలయంలో దక్షిణామూర్తి ఆలయం వద్ద శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఈవో బాపిరెడ్డి సమక్షంలో ఈ పోస్టులను ఆవిష్కరించారు శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజులు స్వామి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు తగు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి ఆలయ అధికారులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు

## కుప్పంలో మహిళ పట్ల జరిగిన సంఘటన అమానవీయం

**బాధితురాలిని ఫోన్ ద్వారా స్వయంగా పరామర్శించిన ముఖ్యమంత్రి**

**తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షిస్తామని హామీ**

**ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పిల్లల భవిష్యత్తు దృష్ట్యా రూ.5 లక్షలు ఫిక్డ్ డిపాజిట్**

**పేదల ఆర్థిక అవసరాలు అదునుగా వడ్డీ వ్యాపారం చేసే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం : ఏ పి ఎస్ ఆర్ టి సి వైస్ ఛైర్మన్**

**బాధితురాలు శిరీష కు కుప్పం మున్సిపాలిటీ పరిధిలో 50 సెంట్ల భూమి కేటాయింపు**

**నేరస్థులను కఠినంగా శిక్షిస్తాం: కడ పి డి**





కుప్పం, జూన్ 18: కుప్పం మున్సిపాలిటీ పరిధి 2వ వార్డుకు చెందిన శిరీష పట్ల జరిగిన సంఘటన అమానవీయమని, బాధితురాలి కుటుంబానికి అండగా ఉంటామని ఏ పి ఎస్ ఆర్ టి సి వైస్ ఛైర్మన్ పి.ఎస్.మునిరత్నం పేర్కొన్నారు.

కుప్పం మున్సిపాలిటీలో శిరీష పట్ల జరిగిన దుర్ఘటన పై తీసుకున్న చర్యల పై బుధవారం కడ ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో ఏ పి ఎస్ ఆర్ టి సి వైస్ ఛైర్మన్, కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్ వివరించారు. బుధవారం కడ ప్రాజెక్టు అధికారి కార్యాలయం నందు ముఖ్యమంత్రి తరఫున శిరీష 5లక్షల రూపాయలు చెక్కును ఆర్టీసీ వైస్ చైర్మన్, మరియు కడ ప్రాజెక్టు అధికారి అందజేశారు. ఈ సందర్భంగా ఏ పి ఎస్ ఆర్ టి సి వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ కుప్పంలో శిరీష పట్ల జరిగిన దుర్ఘటన మానవత్వం తలదించుకునే ఉందని తెలిపారు. బాధితురాలికి ముగ్గురు పిల్లలు ఉన్నారని, పిల్లలు చూస్తుండగానే తల్లిని చెట్టుకు కట్టేసి కర్కశత్వంతో కొట్టారని తెలిపారు. వడ్డీ వ్యాపారులు పేదల ఆర్థిక అవసరాల అదును చూసుకుని రూ.10 అంతకంటే ఎక్కువ వడ్డీలు వసూలు చేస్తున్నారని, ఇక పై అన్యాయంగా వడ్డీ వ్యాపారం చేసే వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించడం జరుగుతుందని హెచ్చరించారు. గౌ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోన్ ద్వారా స్వయంగా బాధితురాలిని పరామర్శించారని, నేరస్థులను విడిచిపెట్టమని హామీ ఇచ్చారన్నారు. బాధితురాలి కుటుంబాన్ని ఆదుకునేలా రూ.5 లక్షలు ఫిక్స్ డిపాజిట్ చేస్తామని, పిల్లల చదువులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రితో పాటు గౌ. రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత కూడా ఫోన్ ద్వారా పరామర్శించి నేరస్థులను కఠినంగా శిక్షించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మహిళలకు అన్యాయం జరిగితే ప్రభుత్వ స్పందించే తీరు, అందించే సత్వర న్యాయాలకు ఇది నిదర్శనం అన్నారు. బాధితురాలి పిల్లల్లో ఒకరిని విజలాపురంలోని గురుకుల పాఠశాలలో చేర్పించడం జరుగుతుందన్నారు. కుప్పంలో మహిళ పట్ల జరిగిన విషాధ ఘటనను ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా తీసుకుని పరిశీలిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఏ మహిళకు ఇలాంటి అన్యాయం జరిగినా ప్రభుత్వం ఇలాగే స్పందిస్తుందన్నారు. కడ పిడి మాట్లాడుతూ బాధితురాలు శిరీషకు కుప్పం మున్సిపాలిటీ పరిధిలో 50 సెంట్ల భూమి కేటాయింపుకు అసైన్డ్ కమిటీ తీర్మానించడం జరిగిందన్నారు. ఈ దుర్ఘటన పై ముఖ్యమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, జిల్లా ఎస్పి ద్వారా పూర్తి వివరాలు తెలుసుకుని నేరస్తుడిని కఠినంగా శిక్షించాలని ఆదేశించారని తెలిపారు. బాధితురాలికి భరోసా ఇచ్చేలా ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు చేపడతామన్నారు.



## అన్నమయ్య జిల్లాలో 19 ఆశ వర్కర్ల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**దరఖాస్తులను ఈనెల 26లోగా మాసాపేటలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించగలరు**


**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉషశ్రీ**

రాయచోటి జూన్ 18 మనం న్యూస్: అన్నమయ్య జిల్లాలో 19 ఆశ వర్కర్ల పోస్టుల భర్తీకి అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉషశ్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు జిల్లాలో ఖాళీగా ఉన్న 19 ఆశా వర్కర్ల పోస్టుల భర్తీ చేయనున్నట్లుగా పేర్కొన్నారు ఇందులో గ్రామీణ స్థాయిలో 17 పోస్టుల భర్తీ జరగనుందని పట్టణ ప్రాంతాలలో 02 పోస్టుల భర్తీ జరగనుందన్నారు

**ఆశా వర్కర్ల నియామకానికి కనీస అర్హతలు**

1. అభ్యర్థి సంబంధిత గ్రామంలో నివసిస్తూ, పెళ్లి అయిన లేదా వితంతువు లేదా విడాకులు తీసుకున్న లేదా భర్తతో విడిపోయి జీవిస్తున్న వారై ఉండాలి2. వయసు: 25 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలు ఉండే వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది3. చదువు: కనీసం పదవ తరగతి పాస్ అయి ఉండాలి కనీస అర్హతలు కలిగి ఉన్న అభ్యర్థులు అన్నమయ్య.ఏపీ.జివోవి.ఇన్ annamayya.ap.gov.in వెబ్సైట్ లో అందుబాటులో ఉన్న దరఖాస్తు ఫామ్ ను నింపి రాయచోటిలోని మాసాపేటలో గల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి కార్యాలయంలో ఈనెల 26 లోపల సమర్పించాలి


## డయేరియాపై అవగాహన తప్పనిసరి..!





చంద్రగిరి జూన్ 18 మనం న్యూస్ :ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అనుసరించి డయేరియా పైప్రజలు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ డెమో కిరణ్ కుమార్ అన్నారు. చంద్రగిరి మండల వ రి ది, లో ని బ ు ద,ి వా ం ం నరసింగాపురం,దిగువ రెడ్డివారి పల్లి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాల కృష్ణ నాయక్ చంద్రగిరి కోలోకేటడ్ నరసింగాపురంప్రాథమిక ఆరోగ్య కేంద్రము, దిగువ రెడ్డి గారి పల్లి నందు 104 సెషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భముగా వారు ఎన్ సి డి, సిడి, అభా ఐడి, ఆర్ సి హెచ్, తదితర పలు అంశాల పై సమీక్షించారు. ఎన్ సిడి/ సిడి సర్వే, అభా ఐడి వేగవంతం చేయాలని పెర్ఫార్మా న్స్ పెంచాలని ఆదేశించారు. రికార్డులు పరిశీలించారు. స్టాప్ డయేరియా కార్యక్రమము పైన విస్తృత ప్రచారం చేయాలన్నారు.గ్రామాలలో అంటు వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే సిబ్బందికి పలు సూచనలు జారీ చేసారు. ఈ కార్యక్రమం లో104మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ, సూపర్వైజర్ శ్యామల, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కాలం చెందిన స్వీట్ ను అమ్ముతున్న రాయల్ స్వీట్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి



రాయచోటి జూన్ 18 మనం న్యూస్:సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాధ కాలం చెందిన స్వీట్ లను అమ్ముతు అమాయక ప్రజల ఆనారోగ్యాలకు గురిచేస్తున్న రాయచోటి రాయల్ బేకరి పై అధికారులు వెంటనే స్పందించి తనిఖీలు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాధ బుదువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఆయన మాట్లాడుతూ రాయల్ బేకరి స్వీట్ యాజమాన్యం కాలం చెందిన స్వీట్ లను మారుమూల గ్రామాల్లోని అమాయక ప్రజలను ఆసరా చేసుకోని నిత్యం కారులల్లో ప్రతి గ్రామం ప్రతి పల్లె కు కాలం చెందిన స్వీట్ లను అమ్ముతున్న రాయల్ బేకరి స్వీట్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు వారి అమ్మే ప్రతి స్వీట్ కూడ కాలం చెందినవే అన్నారు ఎ ఒక్క స్వీట్ చూసిన కూడ భయంకర వాసన వస్తుంది అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి రాయల్ బేకరి స్వీట్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ లేని పక్షంలో సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు

## తిరుపతిలో రవాణా శాఖ దాడులు స్కూల్ బస్సులు స్వాధీనం

**రూ. రెండు లక్షల రూపాయలు అపరాధ రుసుము విధించడం జరిగింది**

**తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్**






తిరుపతి,జూన్ 18,మనం న్యూస్: తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు రవాణా శాఖ నాలుగు బృందాలుగా పాఠశాల మరియు కళాశాల బస్సులపై తనిఖీలు నిర్వహించడం జరిగింది. పాఠశాలలు పునః ప్రారంభమైన సందర్భంలో విద్యార్థుల ప్రయాణం సురక్షితంగా ఉండాలని వాహన సామర్థ్య ధ్రువీకరణ పత్రం లేని బస్సులను నడప రాదని ఇదివరకే రవాణాశాఖాధికారి స్కూల్ మరియు పాఠశాల యాజమాన్యాలను హెచ్చరించారు. మోటార్ వాహనాల నియమ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన 15 పాఠశాల బస్సులపై కేసులు నమోదు చేయడం జరిగిందిఇందులో పర్మిట్ లేకుండా రెండు వాహనములు, సామర్థ్య ధ్రువీకరణ అనుమతి పత్రం లేకుండా నాలుగు మరియు త్రైమాసిక పన్ను చెల్లించని వాహనాలు నాలుగు అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న వాహనం ఒకటి ఉండటంతో రవాణా శాఖ అధికారులు ఆ వాహనాలను స్వాధీనం చేసుకుని రెండు లక్షల రూపాయలు అపరాధ రుసుము విధించడం జరిగింది. మోటార్ వాహనాల రూల్ 185 (జీ) ప్రకారము వాహన యాజమాన్యం మరియు డ్రైవర్లు విధిగా అన్ని నిబంధనలను తప్పకుండా పాటించాలని ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ హెచ్చరించారు. పేరెంట్స్ కమిటీ, స్కూల్ యాజమాన్య కమిటీ సమన్వయంతో కలిసి విద్యార్థుల భద్రతకు భవిష్యత్తుకు ఎలాంటి భంగం కలగకుండా చేయాలని రవాణా శాఖ అధికారి కోరడం జరిగింది. ఈ తనిఖీలు తిరుపతిలోని కరకంబాడి సర్కిల్, రామానుజం పల్లి జంక్షన్, రేణిగుంట రోడ్డు మరియు తిరుచానూరు రోడ్డు యందు నిర్వహించారు. ఈ తనిఖీలలో మోటార్ వాహన తనిఖీ అధికారులు వనం వెంకట సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, అతికా నాజ్, మోహన్ కుమార్, ఆంజనేయ ప్రసాద్ మరియు రమణ నాయక్ పాల్గొన్నారు.




## చెవిరెడ్డి అక్రమ అరెస్టుపై రగులుతున్న చంద్రగిరి..!

3లో

# యోగా ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా చేయాలి

**ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**






శ్రీకాళహస్తి జూన్ 18 మనం న్యూస్: యోగ మన శరీరానికి మేలు చేయడంతో పాటు ఏకాగ్రత పెరగడం, మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుందిప్రతి ఒక్కరు వారి దైనందిత జీవితంలో యోగాను క్రమం తప్పకుండా కొనసాగించాలి మానసిక ఒత్తిడిని జయించేలా ప్రతి ఒక్కరు యోగా చేయాలి ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిడి నుంచి బయట పడటానికి యోగా ను వారి జీవితంలో భాగంగా చేసుకోవాలి యోగా మన శరీరానికి మేలు చేయడంతో పాటు ఏకాగ్రత పెరగడం, మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చునని ప్రతి ఒక్కరి జీవితంలో యోగా ను క్రమం తప్పకుండా కొనసాగించాలని అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.

బుధవారం శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని శ్రీకాళహస్తి ఆలయం, గాలిగోపురం దగ్గర ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవం కార్యక్రమంలో భాగంగా యోగాంధ్రబి2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ , శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. యోగా వలన శరీరానికి మేలు చేయడంతో పాటు ఏకాగ్రత పెరగడం మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చని అప్పుడే ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలు రాష్ట్ర వ్యర్థంగా, జిల్లా వ్యాప్తంగా చేసుకుంటున్నాము అని యోగాంధ్రలో భాగంగా యోగా ను ప్రతి ఒక్క ఇంటికి ప్రతి ఒక్క మనిషికి చేరవేసేలాగా గౌరవ ముఖ్యమంత్రి గారు జిల్లా అధికారులకు ప్రజా ప్రతినిధులకు అందరికీ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. మన జిల్లాలో సుమారుగా తొమ్మిది లక్షల మంది పైగా యోగా లో రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. రిజిస్ట్రేషన్ చేసిన ప్రతి ఒక్కరికి యోగా మీద శిక్షణ ఇవ్వడం జరిగింది అని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున కూడా ప్రతి ఒక్క చోట ప్రతి ఒక్క ఇంట్లో, ప్రతి ఒక్క గ్రామం, సచివాలయం పరిధిలో మండల పరిధిలో నియోజకవర్గ పరిధిలో జిల్లా స్థాయి పరిధిలో అన్ని చోట్ల కూడా 21వ తారీఖున చాలా పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం చేయబోతున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల నుంచి పెద్దవాళ్ళ వరకు ప్రతి ఒక్కరు కూడా భాగస్వామ్యం కావాలని తెలిపారు. యోగా మన జీవితంలో ఒక దినచర్యలో భాగంగా అవ్వాలనీ, 21 తారీకు తర్వాత కూడా ప్రతి ఒక్క యోగాను కొనసాగించాలని అన్నారు. యోగా మన శరీరానికి మేలు చేయడం తో పాటు ఏకాగ్రత పెరుగడం, మానసిక ఒత్తిడి నుంచి ప్రశాంతత, దీర్ఘకాలిక జబ్బులను కూడా నయం చేస్తుందని తెలిపారు. కనుక ప్రతి ఒక్కరు కూడా యోగా ను మీ జీవితంలో ఒక భాగం చేసుకోవాలి యోగా%శీ%ధ్రాలో భాగంగా మనం జిల్లాలో చాలా క్యాంపెయిన్స్ చేసాం అదేవిధంగా అత్యంత ప్రాముఖ్యమైనటువంటి మన జిల్లాలో రెండు ప్రదేశాలలో కూడా యోగా చేసాం అని తెలిపారు. శ్రీకాళహస్తిస్వర స్వామి చెంతన మనం ఈరోజు శ్రీకాళహస్తి పట్నంలో యోగా చేసుకుంటున్నాం ఇక్కడ చాలా ఆహ్లాదకరంగా ఉంది అని అన్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విన్నూత ఆలోచన దిశలో ఈరోజు ఇక్కడ యోగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇంత పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నటువంటి యోగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు గిన్నిస్ బుక్ చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. జిల్లాలో 9 లక్షల పైగా యువత, యువకులు వృద్ధులు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఈనెల 21వ తేదీ జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావచ్చు అని తెలిపారు. ఉరుకుల పరుగులు జీవితంలో మార్పు రావాలన్న ఆరోగ్యం బాగుండాలి అన్న యోగ అనేది తప్పనిసరి అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక అరగంటసేపు తమ కోసం సమయం కేటాయించి మెదడు, ఆత్మ ప్రశాంతంగా ఉండేలా ఆనందకర జీవితం గడపాలని అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ లో ప్రధానమంత్రిని కూడా యోగాంధ్రలో భాగస్వామి అయ్యేలా యోగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిడినుంచి దూరమయ్యేలా యోగా ను వారి జీవితంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈ ఓ బాపిరెడి, జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్దన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు మహిళలు, విద్యార్థులు, యోగ అభ్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

# స్టాప్ డయేరియా, హ్యాండ్ వాష్ పై ప్రజలకు అవగాహన. డిప్యూటీ. హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ






వాయల్పాడు, జూన్ 18,మనం న్యూస్: చింతపర్తి పి. హెచ్. సి. పరిధిలోని బోయ పల్లి గ్రామం లో నిర్వహిస్తున్న 104సేవల కార్యక్రమం లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి ఆదేశాల మేరకు స్థానిక పి. హెచ్. సి. వైద్యులు డాక్టర్ జులేక బేగం ఆధ్వర్యంలో ప్రజలకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అతిసారా (డైయేరియా )చేతుల శుభ్రత, ఓ.ర్. ఎస్ ప్రాముఖ్యత, పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుచు అతిసారా వ్యాధి ని నియంత్రణ చేయాలంటే త్రాగు నీరు కాచి చల్లార్చి త్రాగాలని, రోడ్డు పైన అమ్మే పానీయాలు, ఐసు కల్పిన జ్యూస్ త్రాగరాదనీ అన్నారు. వీటివల్ల అతిసారా, టైఫాయిడ్, గొంతునొప్పి, దగ్గు, ఊపిరి తిత్తుల కు ఇన్ఫెక్షన్, వైరల్ జ్వరాలు వంటివి వస్తా యని అన్నారు. చేతుల శుభ్రత లోని ఆరు దశలను తల్లులకు చేసి చూపించారు. మల విసర్జన తరువాత, భోజనానికి ముందు, వంట చేయడానికి ముందు, శిశువులకు ఫీడింగ్ ఇచ్చే ముందు, వారికి మలం కడిగిన తరువాత, ఆవులు, గొర్రెలు దగ్గర పెడ, గంజరం వంటివి శుభ్రం చేసిన తరువాత తప్పనిసరిగా చేతులు సబ్బు తో ఆరు దశలలో శుభ్రం చెసుకోవాలని తెలిపారు. అనంతరం కరపత్రాలు, ఓ. ఆర్. ఎస్. పాకెట్స్ పంపిణీ చేసి ఓ. ఆర్. ఎస్ ద్రావణం ఎలా తయారు చేసుకోవాలి, ఎక్కడ లభిస్తాయి. వంటి విషయం పై చైతన్యం కలిగించారు. అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఐదు సంవత్సరాల లోపు పిల్లల మరణాలను తగ్గించడానికే స్టాప్ డైయేరియా కార్యక్రమం ఈనెల 16వ తేదీ నుండి జులై 31వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో సి. హెచ్. ఓ. రెడ్డెమ్మ ఏ. ఎన్. ఎమ్. చెన్నమ్మ, టీచర్ లక్ష్మీదేవి,మగ ఆరోగ్య కార్యకర్త,ఆశా కార్యకర్త రమాదేవి, శంకరమ్మ, కళావతి అంగన్వాడీ కార్యకర్త , మరియు తల్లులు, వృద్ధులు, పిల్లలు పాల్గొన్నారు.

# మా ఊరిలో పాఠశాలను విలీనం చేయొద్దండి

**పీ వీ పురం లోనే మోడల్ స్కూల్ ఏర్పాటు చేయండి,**

**విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు ధర్నా,**






రామచంద్రాపురం: మండలంలోని ప్రసన్న వెంకటేశ్వరపురం ( పివిపురం) పరమాల గ్రామాలలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఆదర్శ పాఠశాలల పేరుతో విలీనం చేయొద్దు అంటూ ప్రసన్న వెంకటేశ్వరపురం లో విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. పీ వీ పురం లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బలిజపల్లి గ్రామంలోని మోడల్ స్కూల్ లో విలీనం చేశారు. దీంతో రామిరెడ్డిపల్లి, ఎస్ టి కాలనీ, గంగమాం బాపురం, పివిపురం గ్రామాల నుంచి విద్యార్థులు రాష్ట్ర రహదారిపై నడిచి వెళ్లాల్సి ఉంటుంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు రోడ్డుపై వెళ్లేటప్పుడు ఎక్కడ ప్రమాదాలు సంభవిస్తాయోనని భయపడుతున్నారు. పివిపురంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తే అన్ని గ్రామాలకు అనుకూలంగా ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులను కోరుతున్నారు. పి వి పురంలో పాఠశాల ఏర్పాటుకు కావలసిన ప్రభుత్వ స్థలము కూడా మూడు ఎకరాలు ఉందని గ్రామస్తులు తెలిపారు. అలాగే పరమాల గ్రామంలోని పాఠశాలను కుప్పం బాదూరు మోడల్ పాఠశాలలో విలీనం చేశారు. కానీ పరమాల నుండి కుప్పం బాదురుకు విద్యార్థులకు రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రవాణా సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు ఎంపీడీవో ఇందిరమ్మ, ఎంఈఓ మార్కండేయనాయుడు కి వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై అధికారులు స్పందించి సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పివిపురంలో మోడల్ పాఠశాలను ఏర్పాటు చేయకపోతే నిరవధిక సమ్మె చేస్తామని గ్రామస్తులు తెలిపారు.

# ఇంకా మారని వైసీపీ నేతలు తీరు

**కుప్పంలో రెచ్చిపోతున్న వైసీపీ అల్లరిమూకలు.**

**అంగన్వాడీ కార్యకర్త పై దౌర్జన్యానికి పాల్పడిన వైసీపీ కో ఆప్షన్ మెంబర్ అక్తర్.**

**మహిళలపై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన అక్తర్,అతని తమ్ముడు అంజద్**

**తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంగన్వాడీ కార్యకర్త నజియా బేగం**






కుప్పం జూన్ 18 మనం న్యూస్: కుప్పం మండలంలో వైసీపీ శ్రేణుల ఆగడాలుమితిమీరిపోతున్నాయి.అధికారంలో ఉన్నపుడు చేసిన అరాచకాలను అలాగే కొనసాగిస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారని మండలంసంబంధించి రాగిమనుమిట్ట గ్రామంలో అంగన్వాడీ కార్యకర్త గా నజియా బేగం గత 15 సంవత్సరాలుగాపనిచేస్తోందిఅయితేఅదే గ్రామానికి చెందిన వైసీపీ కో ఆప్షన్ సభ్యుడు అక్తర్ తరచూ వేధిస్తుండేవాడని భాదితులకు బోరున విలపించింది.గతంలో తరచూ తనను బలాత్కారం చేసేందుకు ప్రయత్నించాడని అన్ని భరించిన అతనిఆగడాలు మితిమీరిపోయాయ నితను ఆవేదన వ్యక్తం చేసింది.అయితే తాను గ్రామం లో ఉన్న సమయంలో తనను కావాలనే నీటి కోసం వేచి ఉన్న సమయంలోగొడవకుదిగాడని ,వచ్చిన వెంటనే నీ అంతు చూస్తానని హెచ్చరించడం కాకుండా కత్తులతో దాడి చేసినట్టు భాదితురాలు తెలిపింది.అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను తన భర్త ఆసుపత్రికి తరలించారు.కాగా టీడీపీ సానుభూతి పరురాలు వైసీపీ నాయకుని దాడిలో గాయపడిన విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు భారీ సంఖ్యలో ఆసుపత్రికి చేరుకుని భాదితురాలిని పరామర్శించారు. టీడీపీ నాయకులు మాట్లాడుతూ కుప్పంలో వైసీపీ నాయకుల దౌర్జన్యాలు పెరిగిపోయాయని ఇంకా అధికారంలో ఉన్నట్టు విచ్చలవిడిగా ప్రజలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు.ఈ ఘటనపై వెంటనే పోలీసులు చర్యలు తీసుకొని మహిళలపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు

## మామిడికి గిట్టుబాటుదర కల్పిస్తాం రైతులకు భరోసా ఇచ్చిన జాయింట్ కలెక్టర్




విద్యా ద రి: పూతలపట్టు జూన్ 18 (మనం న్యూస్): మామిడి పంటలు పండించిన రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని జాయింట్ కలెక్టర్ విద్యా దరి రైతులకు భరోసా ఇచ్చారు బుధవారం ఆమె పూతలపట్టు మండలములోని రంగంపేట క్రాస్ రోడ్డు సమీపాన ఉన్న గల్లా ఫుడ్స్, గ్లోబల్ ఫ్యాక్టరీలను ఆమె సందర్శించారు అనంతరం వడ్డేపల్లి పంచాయతీ సచివాలయం వద్ద మామిడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి రైతులతో మాట్లాడి వారి వద్ద నుంచి విషయాలు అడిగి తెలుసుకున్నారు వారంపాటు ఫ్యాక్టరీలవద్దకు చుట్టిన వారు పరిమిట్ ఇవ్వకుండా తిప్పించుకుంటారని రైతులు ఆమె వద్ద వారి గోడును వినిపించారు 20 రోజుల్లో కోతలు అయిపోతుందని ఇప్పుడు కాస్తున్న ఎండకి మామిడి పక్కానికి వచ్చిందని ఒకవేళ గాలి వాన వస్తే మొత్తం రాలిపోయే పరిస్థితి ఉందని రైతుల ఆమెతో తెలిపారు మండలంలో ఉన్న అన్ని ఫ్యాక్టరీల వారితో మాట్లాడి పరిమిట్లు ఇప్పించి గిట్టుబాటు ధర కల్పిస్తామని ఆమె రైతులకు సూచించారు ఆమెతో పాటు ఉద్యాన శాఖ అధికారి సుధాకర్ రెడ్డి డిపిఓ సుధాకర్ రావు హెచ్ ఓ మౌనిక తాసిల్దారు రమేష్ బాబు, ఎంపీడీవో నాగరాజు వ్యవసాయ అధికారిని మధురవాణి ఏ ఈ ఓ ప్రసన్నకుమార్ వీఆర్వో రాజగోపాల్ ఎంపీటీసీ విజయలక్ష్మి రైతులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్సిడీ ద్వారా పశువులకు దాన పంపిణీ చేసిన ఏడి: విజయ్ కుమార్



పూతలపట్టు జూన్18 (మనం న్యూస్): సబ్సిడీ ద్వారా మంజూర అయిన పశువుల దానా బుధవారం పూతలపట్టు నందు గలరైతు భరోసా కేంద్రం నందు ఏడి విజయకుమార్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు వంద మూట్లు వచ్చిందని ఉన్నవి మొత్తం పశువులు కోసం రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు ఈ విషయమై జిల్లా స్థాయి అధికారులకు నివేదిక ఇచ్చామని వారం లోపు మళ్ళీ పశువులదాన వస్తుందని ఆయన తెలిపారు కావలసిన రైతులు పశు వైద్య ఆసుపత్రి నందు వచ్చి రసీదులు పొందాలని కోరారు ఆయనతోపాటు తెలుగుదేశం నాయకులు గుంటూరు మురళి మాజీ మండల కన్వీనర్ చంద్రమౌళి గ్రామ కమిటీ ప్రెసిడెంట్ చరణ్ వైస్ ప్రెసిడెంట్ భాను ప్రసాద్ తదితర నాయకులు ఉన్నారు

## అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయండి

**మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి**




శ్రీకాళహస్తి, జూన్ 18,మనం న్యూస్.అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు పిలుపునిచ్చారు. మాజీ శాసన సభ్యులు ఎస్సీవి నాయుడు స్వగృహంలోబుధవారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ యోగ సాధనలో శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు ఎస్సి వి నాయుడు. తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగా. యోగాతో మానసిక ఆందోళన, ఒత్తిడి, దిగులు వంటివి దూరమవు తాయన్నారు. శారీరక రుగ్మతలు తొలగిపోతాయి. ప్రతి ఒక్కరి శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరం. ప్రజలు ఆరోగ్యంగా ఉంటే సమాజం, దేశం ఆరోగ్యంగా ఉన్నట్లేనన్నారు. ప్రస్తుతం 177 దేశాలు యోగాను ఆచరిస్తుండడం భారతీయులుగా మనందరికీ గర్వకారణమన్నారు. ఈ నెల 21 విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

## కుప్పం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**వెంటనే స్పందించిన అధికారులు**



కుప్పం, 18 జూన్ మనం న్యూస్: కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ఆధ్వర్యంలో బుదవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడింది. ఈ సమావేశానికి కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వికాస్ మర్మత్, ఐఏఎస్ నేతృత్వం వహించారు.ఈ కార్యక్రమంలో పింఛన్లు, భూమి సమస్యలు, ఉద్యోగ సమస్యలు, ఆరోగ్య సమస్యలు తదితర ప్రజల అభ్యర్థనలు స్వీకరించబడ్డాయి. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా, మిగతా సమస్యలను వినతిపత్రాల రూపంలో తీసుకుని సంబంధిత శాఖలకు పంపించారు.ప్రతి ఫిర్యాదుపై సమయానికి స్పందిస్తూ, ప్రజలకు న్యాయం చేయడమే కడ యొక్క ముఖ్య లక్ష్యం అని కడాపిడి వికాస్ మర్మత్ తెలిపారు

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగ

పీలేరు జూన్ 18 మనం న్యూస్: పీలేరు శ్రీనాథపురం కాలనీ మూడవ వీధిలో ఉన్న విద్యుత్ తీగ ప్రమాదకరంగా మారి తెగి ఇండ్ల మీద మనుషుల మీద పడే సమయం ఆసన్నమైంది. అయినా విద్యుత్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు లైన్ మాన్లకు చెప్పిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రమాదాలు జరిగితే గాని స్పందించే ఆలోచనలు సంబంధిత అధికారులకు ఉన్నట్లు కాలనీవాసులకు అర్థం అవుతున్నట్లు ఉంది. గత ఆరు సంవత్సరాల నుండి ఈ విద్యుత్ తీగ ఇలాగే వర్షానికి ఎండకు గాలికి ఊగుతూ ఏ సమయంలోనైనా తెగి కింద పడేటట్లు ఉంది తీగ తెగితే విద్యుత్ స్తంభాల దగ్గర ఉన్న కాపురస్తులకు పెను ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. ఏది ఏమైనా సంబంధిత విద్యుత్ అధికారులు విద్యుత్ తీగను మరమ్మత్తులు చేసి జరగబోయే ప్రమాదాల నుండి కాపాడాలని కాలనీవాసుల అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## పి.ఇ.ఎస్ స్పెషలిటీ ఆసుపత్రి నందు ప్రజలకు అందుబాటులో

**ప్రఖ్యాత షుగర్ మరియు ఎండో క్రోనాలజీ వైద్య నిపుణులు.**



కుప్పం జూన్18 మనం న్యూస్: పి ఈఎస్ స్పెషాలిటీ ఆసుపత్రి నందు షుగర్ మరియు ఎండోక్రైనాలజీప్రఖ్యాత వైద్య నిపుణులు డా,, ఏ జి విక్రమ్ ఎంబీబీఎస్ యూ కె , సి సి టి యూ కె ప్రతి రోజు అందుబాటులో ఉంటారని పి. ఈ. ఎస్ యాజమాన్యం తెలియజేసింది.టైప్-1, టైప్ -2, గర్భధారణ మధుమేహం, పిట్యూటరీ, థైరాయిడ్ మరియు అడ్రినల్ రుగ్మతలు, ఇన్సులిన్ పంప్ థెరపీ, అస్టియో పోరోసిస్, కాల్సియంలోపాలు, అధిక రక్తపోటు, హార్మోన్ సమస్యలు మొదలగు ఆరోగ్య సమస్యలకుడాక్టర్ విక్రమ్ అందుబాటులో ఉంటారని, పై సమస్యలతో బాధపడువారు ప్రతిరోజు స్పెషాలిటీ ఆసుపత్రి నందు వైద్య సేవలు పొందవచ్చని పిఈ.ఎస్ ఆసుపత్రి యాజమాన్యం తెలియజేసింది.

# చెవిరెడ్డి అక్రమ అరెస్టుపై రగులుతున్న చంద్రగిరి..!

**శాంతియుతంగా రోడ్డెక్కిన వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు**

**రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని మండిపాటు**

**అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత**

**కూటమి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు**




తిరుపతి జూన్ 18 మనం న్యూస్: చెవిరెడ్డి అక్రమ అరెస్టుపై చంద్రగిరి రగులుతోంది.. చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారు. సేవ్ డెమొక్రసీ.. సేవ్ ఏపీ.. వి సపోర్ట్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు. తిరుపతి ఎస్వీ యూనివర్శిటీ ముందున్న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఏపీలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి అరెస్టులు కూటమి ప్రభుత్వ అరాచకాలకు పారాకాష్టగా భావిస్తున్నామని, అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. చెవిరెడ్డి అక్రమ అరెస్టును సంఘటితంగా ఎదుర్కొంటామని, ఆయనకు ఏ సబంధంలేని లిక్కర్ స్కాంలో అక్రమంగా అరెస్టు చేసిన చెవిరెడ్డి అతి త్వరలో కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. అరెస్టులతో చెవిరెడ్డిని భయపెట్టలేరని, ఉద్యమమే ఊపిరిగా పెట్టుకున్న నాయకుడు చెవిరెడ్డి అన్నారు. అసలు చెవిరెడ్డిని ఎందుకు అరెస్టు చేశారు.. చంద్రగిరి ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకున్నందుకు అరెస్టు చేశారా..? కరోనాలో పార్టీలకు అతీతంగా అందరినీ కాపాడినందుకు అరెస్టు చేశారా..? పండుగలు వస్తే ప్రతి ఇంటికి ఒక పెద్ద కొడుకులా కానుకలు పంపించి ప్రజల కళ్లలో ఆనందం చూసినందుకు అరెస్టు చేశారా..? కోట్ల రూపాయలు ఖర్చు చేసి పల్లె ప్రగతిని పరుగులు పెట్టించినందుకు అరెస్టు చేశారా..? దేనికోసం..? సిట్ అధికారులు ఎవ్వరి కళ్లలో ఆనందం చూడటానికి ఇదంతా చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెవిరెడ్డికి ఆయన కుటుంబానికి అండగా నిలబడి సైనికుల్లా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

**నాయకుని కుటుంబానికి అండగా..**

సిట్ అధికారులు చెవిరెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడంతో ఆ కుటుంబానికి మేమున్నామని భరోసా కల్పించేందుకు చంద్రగిరి నియోజకవర్గంలోని వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బుధవారం తుమ్మలగుంటలోని చెవిరెడ్డి ఇంటికి చేరుకున్నారు. ఇంటి వద్దనున్న చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీకి, తల్లి మునిరత్నమ్మలకు ధైర్యం చెప్పారు. భాస్కరన్న తిరిగి ఇంటికి వచ్చేంత వరకు తామంతా ఆ కుటుంబానికి అండగా నిలబడతామని, ఆయన కోసం ఎంత వరకైనా పోరాడుతామని స్పష్టం చేశారు. చంద్రగిరిలో ఏ కుటుంబానికి కష్టం వచ్చినా ఆయన ఆదుకునేవారని, ఇప్పుడు ఆయన కుటుంబానికి వచ్చిన కష్టంకు తాము తోడుగా నిలబడతామని చెప్పారు. చంద్రగిరి ప్రజలు చెవిరెడ్డి చేసిన మేలును ఎన్నటికీ మరచిపోరని, చెవిరెడ్డిని అక్రమంగా కేసుల్లో ఇరికించిన వారి భరతం పట్టే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు.

# చెవిరెడ్డి అక్రమ అరెస్టు అప్రజాస్వామికం

**చెవిరెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాయవైఎస్సార్ సిపి నాయకులు**



చంద్రగిరి జూన్ 18 మనం న్యూస్: చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే,వైఎస్సార్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని సిట్ అధికారులు అక్రమంగా,అప్రజాస్వామికంగా అరెస్టు చేయటాన్ని చంద్రగిరి మండల వైయస్సార్ సిటి నాయకులు హేమేంద్ర కుమార్ రెడ్డి,కొటాల చంద్రశేఖర్ రెడ్డి,బొజ్జా వెంకటరత్నం, అగరాల దేవారెడ్డి,మల్లం చంద్రమౌళి రెడ్డి,చెంగల్రాయులు,కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి,శంకర్ యాదవ్, వై.సి.ఆర్,పి.సి.ఆర్ మాధవరెడ్డి,బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి,ఒంటి శివారెడ్డి,తీవ్రంగా ఖండించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తప్పుడు కేసులతో అప్రజాస్వామికంగా అరెస్టులతో వైఎస్సార్ సిపి నాయకులను, కార్యకర్తలను, మీరు భయపెట్టలేరని అన్నారు.చట్టం ముందు తప్పుడు కేసులు పెడుతున్న అధికారులను దోషులుగా నిలబెడతామన్నారు. కనీసం ముందస్తు నోటీసు కూడా ఇవ్వకుండా మానాయుకుడు చెవిరెడ్డిభాస్కర్ రెడ్డిని అరెస్టు ఎలా చేస్తారన్నారు.ఈ అక్రమ అరెస్టును తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఇలా కచ్చగట్టి తప్పుడు కేసులతో అరెస్టు చేయడం మంచి పద్ధతి కాదని,ప్రభుత్వం మీద ఉన్న ప్రజా వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే వైఎస్సార్ సీపీ నాయకులపై తప్పుడు కేసులలో ఇరికిస్తున్నారన్నారు.ఇలా చేసుకుంటా పోతే వచ్చే మాప్రభుత్వంలో ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించండి అని వారు ఈ సందర్భంగా అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరమవుతున్న సంవత్సరం రోజులుగా లిక్కర్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకుండా నాయకులను అరెస్టు చేయడమేమిటిని వారన్నారు. కోర్టు ముందు తప్పుడు కేసులు ఏవి నిలువని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కడిగిన ముత్యములాగా జనం ముందుకు వస్తారని ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అభివృద్దే అందరి అజెండా కావాలి

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు.**

**ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి పనులు చేపడదాం - మేయర్ డాక్టర్ శిరీష**

**అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నాం: కమిషనర్ ఎన్.మౌర్య**





నగరంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడమే మనందరి అజెండాగా ముందుకు నడుద్దామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కార్పొరేటర్లకు, అధికారులకు పిలుపునిచ్చారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం ఎస్వీ యూనివర్సిటీ సెనెట్ హాల్ నందు మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన జరగగా కమిషనర్ ఎన్.మౌర్య అజెండాను ప్రవేశ పెట్టారు. కౌన్సిల్ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎం.ఎల్.సి. సిపాయి సుబ్రమణ్యం హాజరయ్యారు. డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొని పలు అంశాలపై చర్చించి అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. నగరంలోని ప్రజలకు ఆహ్లాదాన్ని అందిస్తున్న ప్రకాశం పార్కు, వినాయక సాగర్ నిర్వహణకు కావలసిన నిధుల మంజూరుకు ఆమోదం తెలిపారు. వర్షాల నేపథ్యంలో నగరంలోని ప్రధాన కాలువల్లో చెత్త, మట్టి తొలగించేందుకు, ఆయా వార్డుల్లో కమిషనర్ పర్యటనలో వచ్చిన సమస్యలు, కార్పొరేటర్ల వినతి మేరకు సి.సి.రోడ్ల ఏర్పాటుకు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి, వర్షపు నీరు సజావుగా వెళ్లేందుకు కాలువల నిర్మాణానికి, అధికారుల అద్దె వాహనాలకు, వీధి దీపాల విభాగంలో ఔట్ సోర్సింగ్ పై పని చేస్తున్న 38 మందికి మూడు వేల రూపాయల వంతున అదనంగా ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్మాణం నిధుల కొరకు నగరంలోని బస్టాండ్ సమీపంలోని మున్సిపల్ స్థలం విక్రయం వాయిదా వేశారు, అలాగే హెల్త్ అసిస్టెంట్ పోస్టుల వ్యవహారం కోర్టులో ఉన్నందున రెండు అంశాలను వాయిదా వేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులతో చేపట్టిన సిటీ ఆపరేషన్ సెంటర్ భవనం నిధుల లేక ఆగిపోయిందని, మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి నిరుపయోగంగా ఉన్న స్థలాలను విక్రయించి పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఈ మేరకు నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ సమీపంలోని మున్సిపల్ స్థలాన్ని విక్రయించి పెండింగ్ లో ఉన్న నలభై శాతం పనులు పూర్తి చేసి పరిపాలన భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారని ఆయన చెప్పారు. అయితే మున్సిపల్ స్థలం అమ్మకం ప్రతిపాదన సాధ్యాసాధ్యాలు, ప్రత్యామ్నాయ మార్గాలపై ఓ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కమిటీ పదిహేను రోజుల్లో నివేదిక సిద్ధం చేశాక మరోసారి కౌన్సిల్ సమావేశమై నిర్ణయం తీసుకుంటుందని ఆయన చెప్పారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ నగరంలోని ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించే అభివృద్ధి పనులు చేద్దామని అన్నారు. సి. ఓ.సి. భవనం నిర్మాణానికి కావలసిన నిధుల సేకరణకు స్థలాలు విక్రయించకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చేపట్టాలని అన్నారు. కమిషనర్.మౌర్య మాట్లాడుతూ నగరంలో అన్ని వార్డుల్లో పర్యటించినప్పుడు వచ్చిన సమస్యలు, కార్పొరేటర్ల వినతుల మేరకు అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఇందుకు అందరూ సహకరించాలని అన్నారు. సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు అందరి సహకారంతో ముందుకు వెళదామని అన్నారు.

**జిల్లాలో 27 ప్రాసెసింగ్ యూనిట్ ల ద్వారా నేటి వరకు**

# 42 వేల టన్నుల తోతాపురి మామిడి కాయల సేకరణ

**తోతాపురి మామిడి ప్రస్తుత ధరలు స్థిరంగా కొనసాగింపు . . రైతులు ఆందోళన చెందవద్దు**

**పక్వానికి వచ్చిన మామిడి కాయలను మాత్రమే గుజ్జు పరిశ్రమలకు తీసుకువెళ్లండి :జిల్లా ఇంచార్జ్ కలెక్టర్**




చిత్తూరు, జూన్ 18: జిల్లాలో నేటి వరకు 27 ప్రాసెసింగ్ యూనిట్ ల ద్వారా దాదాపు 42 వేల టన్నుల తోతాపురి మామిడి సేకరించడం జరిగిందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ జి. విద్యాదరి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మండలం వడ్డిపల్లిలో నిర్వహించిన గ్రామ సభలకు హార్టికల్చర్ డిడి మధుసూదన్ రెడ్డితో పాటు ఇంచార్జ్ కలెక్టర్ హాజరై గుజ్జు పరిశ్రమలకు మామిడి కాయల తరలింపు పై అవగాహన కల్పించారు. గ్లోబల్ ఫామ్స్ వద్ద ప్రాసెసింగ్ యూనిట్ యాజమాన్యంతో సమన్వయం చేసుకుని 92 మంది రైతులకు మామిడి అమ్మకం కొరకు టోకెన్ లు మంజూరు చేశారుతోతాపురి మామిడి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయని, రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. పక్వానికి వచ్చిన కాయలను మాత్రమే ప్రాసెసింగ్ యూనిట్ లకు తరలించాలని తెలిపారు. మండలాల్లో గ్రామ సభల ద్వారా మామిడి అమ్మకం పై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మామిడి రైతులకు సలహాలు, సూచనల కొరకు ప్రాసెసింగ్ యూనిట్ల వద్ద షిఫ్ట్ ల వారీగా ప్రభుత్వ ఉద్యోగులను నియమించడం జరిగిందన్నారు. మామిడి రైతుల సందేహాలు నివృత్తికి హెల్ప్ లైన్ నెంబర్ 08572-242777, 9491077325 లకు ఫోన్ చేయవచ్చునని తెలిపారు.

# హనుమంత వాహనంపై విహరించిన శ్రీ సుందరరాజస్వామి వారు





తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ సుందరరాజ స్వామివారి అవతార మహెూత్సవాలు రెండవ రోజు వైభవంగా సాగాయి.ఉదయం 10 -11గం.ల మధ్య స్వామి వారికి కళ్యాణోత్సవం చేపట్టారు. మధ్యాహ్నం 3 - 4 గం.ల మధ్య శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో శ్రీ సుందరరాజ స్వామివారికి వైభవంగా అభిషేకం చేశారు.ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనాలతో వేడుకగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 5.45 - 6.15 గం.ల మధ్య ఊంజల్ సేవ చేపట్టారు. రాత్రికి 7 - 8.30 గం.ల మధ్య హనుమంత వాహనంపై నాలుగు మాడ వీధుల్లో స్వామివారు విహరించారు. జూన్ 19న ముగింపు ఉత్సవాలు జూన్ 19న శ్రీ సుందరరాజ స్వామివారి అవతార మహెూత్సవాలు ముగియనున్నాయి. రాత్రి 7 - 8.30 గం.ల మధ్య గరుడ వాహనంపై స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ హరింద్రనాథ్, ఏఈవో శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీ రమేష్, ఆర్జితం ఇన్స్పెక్టర్ శ్రీ కె.చలపతి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ

**కార్యక్రమంలో కుప్పం మైనార్టీ అధ్యక్షుడు జాకీర్**

కుప్పం జూన్ 18 మనం న్యూస్: సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లలో భాగంగా విద్యార్థుల నోట్ బుక్స్ మరియు టెక్స్ట్ బుక్స్ లను అట్టహాసంగా జడ్.పి.హెచ్.ఎస్ రాబర్ట్సన్ పేట ఉర్దూ నందు కుప్పం మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ అహ్మద్ పాఠశాల చైర్మెన్ అల్లాబకష్ వైస్ చైర్మన్ అస్మత్ , కో ఆప్షన్ మెంబర్లు ఖాసీం , జాలు , షామీర్ , హెచ్ ఎం మోహన్ సింగ్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిల్లలను ఉద్దేశించి మాట్లాడి పుస్తకములు పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల సమస్యలు ఏమి ఉన్న వెంటనే పరిష్కరిస్తామని జాకీర్ తెలిపారు.

## నీట్2025పలితాలలోఅత్యుత్తమ ర్యాంకులుసాధించిన: కె జెసివిద్యార్థులు





కుప్పం జూన్18 మనం న్యూస్: కె జె సి జూనియర్ కళాశాలస్థాపించిన మొదటి సంవత్సరం నుండిఫలితాలలోనే కాకుండా, నీట్ లాంటిప్రతిష్ఠాత్మకమైన పరీక్షలో కూడా మంచి ర్యాంక్ లలో ప్రి ఎంబీబీఎస్ సీట్లను సాధించి అగ్రగామిగా నిలిచిన ఏకైక విద్యాసంస్థమన కుప్పం జూనియర్ కాలేజ్, నీట్2025 ఫలితాలలో మన కె జేసీ విద్యార్థులు ఎం శంకర్ 548/720 ,రంజిత 513/720,అను489/720సాధించి, అత్యున్నత ఎంబీబీఎస్ సీట్లను కైవసం చేసుకొని మెడికల్ కళాశాల లో చేరబోతున్నారు. అద్భుత విజయాలు సాధించిన విద్యార్థులను కె జె సి చైర్ పర్సన్ శాంత నాగరాజు ,ప్రిన్సిపాల్ సుప్రియ మరియు అధ్యాపకులు అభినందించారు.

## బల్ల పంచాయతీలో జాతర సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్



రామకుప్పం జూన్ 18 మనం న్యూస్: రామకుప్పం మండలం సంబంధించిబల్ల గ్రామపంచాయతీ నందు బుదవారం గంగజాతర సందర్భంగా పంచాయతీకి సంబంధం చినటువంటి క్రీడాకారులను అర్హులుగా గుర్తించి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ నందు పంచాయతీలోని ఆరు టీములు పాల్గొనడం జరిగింది ఆరు టీములలో మొదటి బహుమతిగా అరుణాచలం టీం రెండో బహుమతిగా బర్కత్ టీం విజయం సాధించడం జరిగింది ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ విజయ్ థామస్ గారి చేతుల మీదుగా మొదటి బహుమతి పదివేల రూపాయలు మరియు రెండవ బహుమతి ఆరు వేల రూపాయలు రవి గారి నుండి అందించడం జరిగింది.

## ఘనంగా కోలా ఆనంద్ ముందస్తు జన్మదిన వేడుకలు



తోట్టం బేడు, జూన్ 18,మనం న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ జన్మదినం ఈ నెల 20 వ తేది ని పురస్కరించుకుని నియోజకవర్గం లో కోలా ఆనంద్ పలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. పర్యావరణ పరి రక్షణ కొరకు వెళ్లిన ప్రతి చోట మొక్కలు నాటారు. తొట్టం బేడు మండల అధ్యక్షులు ఏడం కృష్ణయ్య, రూరల్ మండల అధ్యక్షులు భగీర్తి వెంకటేష్ ఆహ్వానం మేరకు పొయ్య కొత్తూరు రవి ఆచారి, ఇనగాలూరు శివ, సురేష్ కె మ్ పల్లి లింగా బత్తిన గోపాల్, వెంకట రాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. చియ్యవరం ఉన్నత పాఠశాల లో రాజనాల బాలాజీ, వెంకటేశ్వర్లు,ఇనగలూరు శివ, సురేష్, దొర బాబు, చిలకా వారి కండ్రిగ పాఠశాల లో, ముచ్చివోలు ఉన్నత పాఠశాల భగీర్తి వెంకటేష్, యుగంధర్, నారాయణ, రాఘవ నాయుడు, నరేంద్ర వారి సహకారంతో విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, పెన్నులు, బిస్కట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమాలలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ వి రమణ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, కునాటి నాగ రాజు, యువ మోర్చా అధ్యక్షులు భరత్, ముని రెడ్డి, గోవర్ధన్, సిద్దు రాయల్, సాయి, విజయ్ కుమార్, రవి రాయల్, శివా రెడ్డి, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన తమిళనాడు రైతులు



రామచంద్రపురం: మండలంలోని మిట్టూరు గ్రామంలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం దత్తరైతు పురుషోత్తం నాయుడు వ్యవసాయ క్షేత్రాన్ని తమిళనాడు రాష్ట్ర రైతులు సందర్శించారు. బుధవారం తమిళనాడు రాష్ట్రం అరియలూరు జిల్లా ఆత్మ వారు నిర్వహించిన రెండురోజుల వ్యవసాయ విజ్ఞాన యాత్రలో భాగంగా 16 మంది రైతులకు రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, సీనియర్ శాస్త్రవేత్త డా.ఎస్.శ్రీనివాసులు సమగ్ర వ్యవసాయ విధానంలో ఆహార, ఉద్యాన, పశుపోషణ మొదలైన అంశాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ సాగుతోనే అధిక పంట దిగుబడిని సాధించవచ్చని రైతులకు ఆదర్శ రైతు పురుషోత్తమనాయుడు వివరించారు. పశుగ్రాస సాగు, గోబర్ గ్యాస్ వినియోగం, డ్రమ్ సీడర్ ద్వారా నేరుగా వరి విత్తే విధానం, వేరుసెనగ విత్తనోత్పత్తి మొదలైన అంశాల గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భన

కార్యక్రమంలో కే.సి.కే సిబ్బంది ప్రియాంక, దత్తత రైతు పురుషోత్తం నాయుడు, ఆత్మ సిబ్బంది, తమిళనాడు రైతులు పాల్గొన్నారు.

# జనులు మెచ్చిన నరేంద్ర మోడీ పరిపాలన...!

**వికసిత్ భారత్ సుపరి పరిపాలన.**

చంద్రగిరి జూన్ 18 మనం న్యూస్ : జనులు మెచ్చిన నరేంద్ర మోడీ పరిపాలన అని రాష్ట్ర బిజెపి కార్యదర్శి ముని సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం స్థానిక ఢిల్లీ హెూటల్లో వికసిత్ భారత్ సుపరి పరిపాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. చంద్రగిరి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నాయకులు మరియు కార్యకర్తలకు దిశ ఉద్దేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 సం" భారతీయ జనతా పార్టీ వికసిత్ భారత్ సుపరి పరిపాలన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అమలు చేశారని మోడీని కొనియాడారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణి అన్న యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి కిసాన్ సామాన్ యోజన, ప్రధానమంత్రి పసల బీమా యోజన,ఆయుష్మాన్ భారత్, నారి శక్తి యోజన, ప్రధానమంత్రి మాతృ వందన యోజన, ముద్ర యోజన, ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన, ఉడాన్ పథకం మరియు అయోధ్య రామ మందిరం,370 ఆర్టికల్ ఆపరేషన్ సింధూర్ వంటి అనేక కార్యక్రమాలు విజయవంతంగా



నిర్వహిస్తున్న నరేంద్ర మోడీ పరిపాలన అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె వెంకట ముని నాయకులు మరియు కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గ్రామస్థాయి మరియు మండల స్థాయి లో ప్రతి నాయకుడు మరియు కార్యకర్త ప్రజల్లోకి భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారతీయ సుపరి పరిపాలన గ ు ర ిం చి విశదీకరించాలని ఆయన అన్నారు, జరగబోయే సంస్థాగత ఎన్నికలో కూటమి ప్రభుత్వం విజయ దంఖ మోగాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు టి. సుబ్రమణ్యం యాదవ్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి లక్ష్మమ్మ, బిజెపి సీనియర్ నాయకులు ముని గంగిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఏవి ప్రసాద్, కాకి మాను మునిరాజ, జిల్లా బిజెపి నాయకులు విరూపాక్షి నవీన్ కుమార్ రెడ్డి, సంగీతం దొరస్వామి, కృష్ణమూర్తి నాయుడు, ప్రశాంతి, ఇందు శేఖర్, మోహన్ రాజు, దొరస్వామి నాయుడు పాల్గొన్నారు.

## భర్త హత్య కేసులో భార్య అరెస్ట్ వెల్లడించిన

# జిల్లా యస్.పి. శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు, ఐ.పి.యస్.

రాయచోటి జూన్ 18 మనం న్యూస్ బసినికొండ పంచాయతి నక్కలకుంట సమీపములో నివాసం ఉంటున్న తన అన్న గంగాధర ఇంట్లోకి ఎవ్వరో గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి ఇంటి హాలులో పడుకొని వుండిన తన అన్న గంగాధరను బలంగా రాళ్ళతో కొట్టి చంపినట్లుగా తన అన్నమరణం గంగాధర భార్య వనిత మరియు ఇంకా కొంతమంది ప్రమేయం వుండవచ్చునని ఫిర్యాదు ఇవ్వగా ఫిర్యాది నారప్పగారి వెంకటేష్ ఫిర్యాదు మేరకు మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్ నందు %జతీ.చీశీ.155/2025, ఖ/రావష.61(2), 238, 103(1) తీ/ష 3(5) దీచీ% మేరకు కేసు నమోదు చేయడమైనది తట్టివారిపల్లి గ్రామ మజర స్థానిక టిట్కో ఇండ్ల దగ్గర ముద్దాయిలను అరెస్టు చేయడమైనది

నారప్పగారి వనిత వయస్సు 27 సం"లు భర్త ఎన్. గంగాధర సదుం రెడ్డి రాము వ.36 సం.లు తండ్రి: వెంకటరమణ గంజి మహేష్ బాబు వయసు 20 సం.లు తండ్రి: రామంజులు నారప్పగారి గంగాధర వయసు .37 సం"లు, తండ్రి: లేట్ కృష్ణ మూర్తి వృత్తి: రియల్ ఎస్టేట్

అనుమానితులుగా ఉండు గంగాధర భార్య వనిత మరియు ఇద్దరు కలసి మదనపల్లె మండలం తట్టివారిపల్లె పంచాయతీ మదనపల్లె %-% తిరుపతి మెయిన్ రోడ్డు యర్రగానిమిట్ట వద్ద, టిట్కో ఇళ్ళకు వెళ్ళే దారి ప్రక్కన గల ప్రాంతంలో



వున్నారని సిఐ మదనపల్లి తాలూకా వారికి రాబడిన సమాచారంపై సీఐ తన సిబ్బందితో ఇద్దరు పెద్దమనుషులను సేకరించుకొని స్థలం వద్దకు వెళ్ళి వారిని పట్టుకొని పెద్దమనుషుల సమక్షములో విచారించగా నారప్పగారి వనితా 2012 వయసు సం.లో గంగాధరను పెండ్లి చేసుకొని వారికీ ఒక కుమార్తె హిమ ప్రియ వయసు.10 సం"లు, మరియు కుమారుడు మోక్షిత్ వయసు.07 సం"లు కలిగినట్లు తన భర్త గంగాధర ఫైనాన్సు మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారము చేస్తూ ఉండి గత కొంతకాలంగా ఇతర స్త్రీలతో అక్రమసంబంధం పెట్టుకొని వాళ్ళకు డబ్బులు అప్పుగా ఇచ్చి వారి న్యూడ్ విడియోలు మరియు ఫోటోలను వారికి తెలియకుండా తన సెల్ ఫోన్ లో తీసుకొని వారిని బ్లాక్ మెయిల్ చేస్తూ వారిని వశపరచుకునేవాడు ఈవిధంగా తనను శారీరకంగా మరియు మానసికంగా హింసించేవాడు దానితో ముద్దాయి తన భర్తపై కక్ష్య పెంచుకొని మరో ఇద్దరి తో కలసి మృతుడు ఇంటికి రాగ అతనికి నిద్ర మాత్రలు ఇచ్చి ఆతను తన ఇంటి హాలులో నిద్రలో ఉండగా అతని తలపై బండరాయి తో కొట్టిచంపినట్లు పెద్ద మనషుల ముందర నేరమును ఒప్పుకొన్నారు ముద్దాయిలను రిమాండు నిమిత్తం కోర్టులో ఈదినము హాజరుపరచడం జరుగుతుంది కేసు దర్యాప్తు కొనసాగుచున్నదని జిల్లా యస్.పి గారు తెలిపారు ఈ కేసు చేదించిన మదనపల్లి డి.యస్.పి సిఐ, మదనపల్లి తాలుకా మరియు పోలీసు సిబ్బందిని జిల్లా యస్.పి. శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు ప్రశంసించారు.

# గుంతూరు గ్రామపంచాయతీలో పాల్గొన్న పలమనేరు ఆర్డిఓ భవాని

బంగారుపాళ్యం జూన్ 18. మనం న్యూస్:చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం గుంతూరు,తిమ్మోజి పల్లి గ్రామపంచాయతీలలో పలమనేరు ఆర్డీవో భవాని బుధవారం మండల తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పాల్గొన్నారు. మండలంలోని రైతులు మామిడి పంటలో ఎదుర్కొంటున్న సమస్యలపై ఆమె రైతులతో ఆరా తీశారు. ఇలా రైతులు నష్టపోవడం ఎప్పుడు జరగలేదని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కలెక్టర్ల ద్వారా 12 రూపాయలు నిర్దేశిత రేటు ప్రకటించిన కొంతమంది కలెక్టర్ ను బేఖాతరు చేస్తూ రైతులను మోసగిస్తూ వ్యాపారాలు సాగిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ నిర్దేశించిన రేటుకు రైతుల నుండి కొనుగోలు చేయాలని ఆమె పేర్కొన్నారు. కొన్నిచోట్ల రాంపులను పరిశీలించారు. రైతులు




నష్టపోకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణను

# మరియు డ్రోన్ల ను రైతులందరూ వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా అన్నమయ్య జిల్లాలో 979 రైతులకు 1,44,59,82/- రూపాయల సబ్సిడీ మెగా చెక్కును అందించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

రాయచోటి జూన్ 18 మనం న్యూస్: అన్నమయ్య జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టరు వారి ఆధ్వర్యములో వ్యవసాయ యాంత్రీకరణ పథకం నిధుల విడుదల కార్యక్రమము నిర్వహించడం జరిగిందిరాష్ట్ర ప్రభుత్వం సన్న చిన్న కారు రైతులకి వ్యక్తిగతంగా 50% రాయితీ పై వివిధ వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేయడం జరిగింది రాష్ట్ర వ్యాప్తంగా 2024-25 కు గాను 25,192 మంది రైతులకు 50% రాయితితో 60.53 కోట్ల రూపాయలు రాయితీ నిధులు విడుదల చేయడము జరిగింది అన్నమయ్య జిల్లాలో 979 మంది చిన్న సన్న కారు రైతులకి 1,44,59,82/- (కోటి నలబై నాలుగు లక్షల రూపాయలు) రాయితీ మంజూరు చేయడము జరిగింది దీనికి సంబందించిన మెగా చెక్ ను జిల్లా కలెక్టర్ గారు మరియు




జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధి దారులకు అందించడం జరిగింది జిల్లా కలెక్టరు గారు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అందితున్న యాంత్రీకరణ పథకం మరియు కిసాన్ డ్రోన్ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని 2025-26 గాను యాంత్రీకరణ పథకం త్వరలోనే మొదలు అవుతుంది అన్నీ రకాల యంత్ర పరికరాలను 50% రాయితితో అందజేస్తారని రైతులు వారి రైతు సేవ కేంద్రం ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు అలాగే, 80% రాయితీ పై కిసాన్ డ్రోన్ ను అందిస్తున్నారు 5 మంది రైతులు గ్రూప్ గా ఏర్పడి ఈ కిసాన్ డ్రోన్ తీసుకోవచ్చు అని తెలిపారు ఇంఛార్జి జిల్లా వ్యవసాయఅధికారి మజీద్ అహ్మద్ రాయచోటి లక్కిరెడ్డి పల్లి పీలేరు సహాయ వ్యవసాయ సంచాలకులు వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు

## నక్కలదిన్నె గంగమ్మ జాతరలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ం

**ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసిన కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్**

మదనపల్లె, జూన్ 18,మనం న్యూస్: మదనపల్లె మున్సిపాలిటీ నక్కలదిన్నెలో నందు వెలసిన గ్రామ దేవత శ్రీ గంగమ్మ తల్లి దర్శనం చేసుకోవడం జరిగిందని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ తెలిపారు. బుధవారం నక్కలదిన్నె శ్రీ గంగమ్మ జాతర మహెూత్సవంలో నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్దానిక కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్ ఆద్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిస్సార్ అహమ్మద్ కు ఘన స్వాగతం పలికారు. గంగమ్మ జాతరలో అమ్మవారికి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేకపూజలు నిర్వహించి, అమ్మవారిని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వంపై ప్రజలలో ఎలాంటి స్పందన వుంది, పథకాలు అమలులో జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబునాయుడు మధ్య ప్రజలలో ఎలాంటి చర్చలు జరుగుతున్నాయో ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్, అమరేంద్ర నాయక్, మంజుల, హరీష్ నాయక్, స్వామి నాయక్, కాలేషా, రాఘవ నాయక్, మహేష్ నాయక్, జబివుల్లా, చరణ్, శ్రీకాంత్, చెన్నా, మహేష్ గ్రానైట్, అబ్దుల్లా, సాదిక్, యాసిన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## ఆర్.సి.పురం సెక్టార్ ఐసిడిఎస్ పర్వైజర్ గా కే మనీలా

రామచంద్రపురం: తిరుపతి జిల్లా, చంద్రగిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్, రామచంద్రపురం మండలం రామచంద్రాపురం ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ గా కె. మనీలా బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. వడమాల పేట మండలం నుండి రామచంద్రపురం మండలానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. పలువురు అంగన్వాడి కార్యకర్తలు ఆమెకు అభినందనలు తెలిపారు.



## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం



తిరుమల, జూన్ 18,మనం న్యూస్:హైదరాబాద్ కు చెందిన శ్రీనివాస అనిద్రుత్ అనే భక్తుడు బుధవారం టీటీడీ శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.10,00,116 విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తరపున ఆయన ప్రతినిధి వై.రాఘవేంద్ర తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.



**ఎస్వీయూ సెనేట్ హాల్ లో మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ ఆరణి శ్రీనివాసులు, ఎం.ఎల్.సి. డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు, అధికారులు.**

## నిబంధనలు అతిక్రమించిన భవనాన్ని పడగొట్టిన ప్లానింగ్ అధికారులు.

నిబంధనలు అతిక్రమించి అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవనాన్ని బుధవారం నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు పడగొట్టారు. నగరంలోని ఎర్రమిట్ట రాయల్ నగర్ నందు 30 అంకణాల స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాన్ని కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశాల మేరకు డీసీపీ ఖాన్ ఆధ్వర్యంలో ప్లానింగ్ అధికారులు, సిబ్బంది నిర్మాణాలను తొలగించారు. మూడు అంతస్తులకు అనుమతి ఉండగా అదనంగా రెండు అంతస్తులు నిర్మించడంతో అదనపు నిర్మాణాలను బుధవారం తొలగించటం ప్రారంభించారు. గురువారం సాయంత్రానికి మూడు అంతస్తులను తొలగిస్తామని అధికారులు తెలిపారు. నగరంలో అనుమతి , ప్లాన్ లేకుండా నిర్మాణాలు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి మూర్తి, ప్లానింగ్ సెక్రటరీ తదితరులు ఉన్నారు.

## ఎపిఎస్ పిడిసిఎల్ లో కారుణ్య నియామకాలు




తిరుపతి, జూన్ 18 : ఎపిఎస్ పిడిసిఎల్ లో కారుణ్య నియామకాల ద్వారా వివిధ ఉద్యోగాలకు 15 మంది ఎంపికైనట్లు ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు తెలిపారు. ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఎపిఎస్ పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో బుధవారం సిఎండి కె. సంతోష రావు చేతులమీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ ఉద్యోగులు అత్యుత్తమంగా విధుల నిర్వహణ ద్వారా సంస్థ అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్(టెక్నికల్) కె. గురవయ్య, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్/ హెచ్ఆర్డి జె. రమణాదేవి, జనరల్ మేనేజర్ వై. వెంకట రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు బెంగళూరు కొత్త హైవే రోడ్ నుండి గ్రామంలోకి సర్వీస్ రోడ్ కోరి విజ్ఞప్తి.





తిరుపతి జిల్లా. పిచ్చాటూరు మండలం.ఎస్.ఎస్.బి. పేట గ్రామ పంచాయతీలో ఉన్న బంగా నాయుడు కండ్రిగ.గ్రామం దక్షణ దిక్కులో సమీపంలో ఉన్న %చీఎ%రోడ్ నుండి చుట్టు పక్కన ఉన్న సర్వీస్ రోడ్ ఏడు గ్రామాలుకు వెళ్లే దారి గా ఉపయోగంగా ఉంది %చీఎ%రోడ్89/8 నుండి 89/9మధ్యలో ప్రస్తుతము ఉన్న సర్వీస్ రోడ్ లో తార్ రోడ్ వేస్తే గ్రామ ప్రజలు కీ సౌకర్యం గా ఉంటుంది అని కోరి సోమవారం తిరుపతి జిల్లా . జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం లో జరిగిన లో ఎస్.ఎస్.బి. పేట విల్లేజే పబ్లిక్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున అర్జీ ఇవ్వడం జరిగినది. అర్జీ మీద వెంటనే విచారణ జరిగి బుధవారం ఉదయం %చీఎ%ఇంజనీర్ వారు వచ్చి విచారణ జరిపి ఈ సర్వీస్ రోడ్ చుట్టు పక్కన ఉన్న గ్రామస్తులికి ఉపయోగం ఉంది మరియుకొత్తగా అక్కడ 700మందికీ ఇంటి స్థలం కోరి ఉన్నాము వారికీ కూడ ఈ దారి అని మీ విన్నప్పము ద్వారా పై అధికారులు అనుమతి ఇస్తే ఈ సర్వీస్ రోడ్ ఇలా ఉంటాయి అని తెలిపారు.ఈ సమావేశం లో ఇంజనీర్ రఫీ, చంద్రశేఖర్. తో అసోసియేషన్ ప్రెసిడెంట్ కే. చంద్రన్, సర్పంచ్ డి. మనోహర్, సుబ్రమణి,జే.విక్రమన్(సంఘ సేవకులు )బాబ.టీడీపీ నాయకులపాల్గొన్నారు



# పానగల్ గంగమ్మ తల్లికి సారె సమర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

శ్రీకాళహస్తి జూన్ 18 మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం పానగల్ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక్ శ్రీనివాసులు తదితరులు సారె సమర్పించారు.ముందుగా వార్డ్ నాయకులు మరియు కార్యకర్తలు బుజ్జి మేస్త్రి, మాజీ కౌన్సిలర్ ఆర్కాట్ ముత్తు రెడ్డి,మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ మధు రెడ్డి(దాస్),ఆర్కాట్ హేమంత్,సాయి,ఆర్కాట్ కార్తీక్,మహేష్,చింటూ సాయి,గోపి,ప్రసాద్ మేస్త్రి,లీల,జనార్దన్ తదితరులు మాజీ ఎమ్మెల్యే గారికి ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయంలో ప్రదక్షణలు చేసి పట్టుచీర,పండ్లు,పసుపు,కుంకుమ, పూలమాల,వక్కలు,తమలపాకులు,నిమ్మకాయలు మాల,వేపాకులతో కూడిన సారెను జాతర నిర్వాహకులకు అందజేశారు.గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ నిర్వాహకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట శ్రీనివాసులు రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఉత్తరాజ శరవణ కుమార్,కంఠా ఉదయ్ కుమార్,మాజీ పాలక మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్ రాయల్,మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్,పులి రామచంద్ర, కోళ్లూరు హరినాయుడు, ఫజల్, పీఎం చంద్ర, అస్లాం, జీవీకే రెడ్డి, జై కృష్ణారెడ్డి,సుధాకర్ రెడ్డి, నారాయణ,అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మ జాతర



శ్రీకాళహస్తి జూన్ 18 మనం న్యూస్: పట్టణంలోని పానగల్ వెలసి ఉన్న గంగమ్మ తల్లి జాతరలో ఆలయ నిర్వాహకులు రంగ రంగ వైభోగంగా నిర్వహించారు గంగమ్మ జాతరలో ఊరేగింపు సమయంలో అమ్మవారి వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి బద్దల అమ్మవారికి కర్పూర హారతుల తో స్వాగతాల పలికి మొక్కులు తెచ్చుకున్నారు మంగళవారం రాత్రి ప్రారంభమైన గంగమ్మ జాతర బుధవారం రాత్రి నిమజ్జన కార్యక్రమంతో ముగిసింది జాతరలో ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంతంగా జరగడానికి ఆలయ నిర్వాహకులు పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు

# ప్రభుత్వ ఐటిఐ జాబ్ మేళా 126 మంది ఎంపిక





శాంతిపురం మండలం జూన్ 18 మనం న్యూస్: ప్రభుత్వ ఐటిఐ శాంతిపురం నందు బుధవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ మేళాలో మొత్తం 160 మంది శిక్షణ విద్యార్థులు హాజరయ్యారు. వాటిలో 126 మంది విద్యార్థులు వివిధ కంపెనీల ద్వారా ఎంపిక చేయబడ్డారు.ఈ జాబ్ మేళాలో 8 ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. ముఖ్యంగా హిందాల్కో కుప్పం నుండి వెన్నెల, స్పైబర్ డైనమిక్ కుప్పం నుండి వినీత్, సాహి ఎక్స్‌పోర్ట్స్ అండ్ ఇంపోర్ట్స్ నుండి వంశీకృష్ణ, అమర్ రాజా బ్యాటరీస్ (బంగారుపాళ్యం) నుండి జగదీష్, ఆపినెల్ బెంగళూరు నుండి హరీష్ తదితర కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు.కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఐ. శేషారెడ్డి, ట్రైనింగ్ ఆఫీసర్ బి.ఆర్. హితేంద్ర కుమార్, సి ఐ టి డి హైదరాబాద్ నుండి ట్రైనింగ్ ఆఫీసర్ కళ్యాణ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని విద్యా సిబ్బంది జోగేందర్, లోకేష్ మరియు ఇతర అధ్యాపకులు సమర్థవంతంగా నిర్వహించారు.ఈ జాబ్ మేళా ద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో, కంపెనీలకు నైపుణ్యాలున్న శిక్షణార్థులను అందించడంలో కీలకమైన దశగా నిలిచింది.



**విశాఖజిల్లా శృంగారపు కోట టిడిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి గారితో మరియు పార్టీ నాయకులతో ఈ నెల 21 వ తేది న విశాఖపట్నంలోని జరుగు "ప్రపంచ యోగా" దినోత్సవం ఏర్పాట్ల పై చర్చిస్తున్న రాష్ట్ర యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ మరియు టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు జి నరసింహ యాదవ్**

# నేడు ఉచిత కంటి పరీక్షా శిబిరము




చౌడేపల్లి జూన్ 18 మనం న్యూస్: మండల కేంద్రమైన చౌడేపల్లి ఆరోగ్య కేంద్రం నందు ఈనెల 19న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మండల వైద్యాధికారి పవన్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఎం ఎన్ ఐ హాస్పిటల్ చెన్నై వారి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేసి కంట్రీలో పొరవున్నవారికి ఉచితముగా కంటి ఆపరేషన్ చేసి లెన్స్ అమర్చబడుతుందన్నారు వెంటనే ఆసుపత్రి వాహనంలో చెన్నైకి వెళ్ళుటకు సిద్ధముగా రావలెను అన్నారు ఆపరేషన్ కి ఎంపికైన వారికి భోజనము వసతి నల్ల కంటి అద్దములు మందులు ఉచితంగా ఇవ్వబడుతుందన్నారు ఇంతకుముందు కంటి ఆపరేషన్ చేయించుకున్న వారు ఈ శిబిరంలో తప్పకుండా కంటి పరీక్షలు చేసుకొనవలయునని అన్నారు తలనొప్పి కంటిలో నీరు కారుట కన్ను అదురుట కంటిలో మంటలు దగ్గర చూపు దూరపు చూపు గంటికి సంబంధించిన వ్యాధులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని




# నేర నియంత్రణకే ప్రాధాన్యం

## చీమ చిటుక్కుమన్నా చేదిస్తాం

## జిల్లా వ్యాప్తంగా సీసీ కెమెరాలు అమలు చేయండి - కలెక్టర్

తిరుపతి,జూన్ 18: నేరాల నియంత్రణకు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత నిస్తున్నారని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో జీవకోనలో 40 ప్రాంతాల్లో 120 అధునాతన సాంకేతిక టెక్నాలజీతో సీసీ కెమెరాలను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ చీమ చిట్టుక్కు మన్న వెంటనే సమాచారం తెలిసే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అకతాయిల ఆగడాలను, అసాంఘిక శక్తుల కాళ్లకు కళ్లెం వేసే విధంగా పోలీసు వ్యవస్థ పని చేస్తుందన్నారు. తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు అయ్యప్ప సలహా మేరకు 31 లక్షల రూపాయల బడ్జెట్ తో ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. నేరాల నియంత్రణకు ప్రజల భాగస్వామ్యం అవసరం అన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ వెంకటేశ్వర్లు ఎస్పీ హర్షవర్ధన్ రాజు, ఏ ఎస్ పి రవి మనోహరాచారి, హైదరాబాద్కు చెందిన ఫ్రీడమ్ ఆయిల్ అధినేత చంద్రశేఖర్ రెడ్డి, డీఎస్పీ భక్తవత్సలం, సిఐ రామకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 21వ తేదీన తారకరామా స్టేడియం నందు జరిగే యోగా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను



# పర్యవేక్షిస్తున్న జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

తిరుపతి, జూన్ 18 :జూన్ 21వ తేదీ జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తారక రామ స్టేడియం నందు ఏర్పాట్లును తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ పర్యాటకశాఖ ఆర్డి రమణ ప్రసాద్ తో కలిసి పర్యవేక్షిస్తూ .. జూన్ 21వ తేదీన తారకరామా స్టేడియం నందు సుమారు 10 వేల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందుకు తగిన ఏర్పాటులను పగడ్బందీగా చేపట్టాలని తెలిపారు.



# రామచంద్రాపురం మండలం సొరకాయపాలెం పంచాయతీలో వైభవంగా గంగమ్మ జాతర

గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మండల పార్టీ అధ్యక్షుడు తిరుమల రెడ్డి, మండల కూటమి ప్రభుత్వం నాయకులుముందుగా సొరకాయపాలెం పంచాయతీకి విచ్చేసిన మండల సీనియర్ నాయకులకు ఘన స్వాగతం పలికిన మహిళలు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు. సొరకాయపాలెం పంచాయతీలోని ప్రజలు, సుఖ సంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు తిరుమల రెడ్డి, మండల కూటమి నాయకులు తెలిపారు.రామచంద్రాపురం,చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం సొరకాయపాలెం పంచాయతీలో వైభవంగా గంగమ్మ జాతరను పంచాయతీ ప్రజలు బుధవారం వైభవంగా నిర్వహించారు. సొరకాయపాలెం జాతరకు రామచంద్రాపురం మండలంలోని కూటమి ప్రభుత్వం నాయకులను కార్యకర్తలను ఆహ్వానించిన గ్రామస్తులు. సొరకాయపాల్యం గ్రామస్తులు ఆహ్వానం మేరకు మండల నాయకులు పట్టు వస్త్రాలతో ఊరేగింపుగా గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. ముందుగా సొరకాయపాలెం పంచాయతీకి విచ్చేసిన నాయకులకు ఘనంగా స్వాగతం పలికిన కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు. మండల నాయకులకు మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం గంగమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి... ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.గంగమ్మ జాతరకు తరలివచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించిన మండల నాయకులు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవాలి

పుంగనూరు జూన్ 18 మనం న్యూస్ :యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవాలని





డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం హెల్త్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ అయూబ్ ఖాన్ అన్నారు స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో యోగా ఉపాధ్యాయురాలు వనిత ను ఆయన ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ప్రసంగిస్తూ దైనందిన జీవితంలో యోగ ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు మానసిక ప్రశాంతతకు శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతగానో తోడ్పడుతుందన్నారు ఈనెల 21న విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరగనున్న యోగా దినోత్సవం లో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు



# శివయ్య సేవలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి


శ్రీకాళహస్తి జూన్ 18 మనం న్యూస్.శ్రీకాళహస్తి స్వామి అమ్మవార్లను బుధవారం ధర్మపురి శాసనసభ్యులు షెడ్యూల్ కులాల అభివృద్ధి గిరిజన సంక్షేమం మైనార్టీ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు వీరికి ఆలయ అధికారులు స్వాగతం పనికి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేయించారు అనంతరం ఆలయంలోని మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేద పండితులతో ఆశీర్వచం పనికి స్వామి అమ్మవాళ్ళ తీర్థప్రసాదాలు అందజేశారు

# పెద్దకొండమర్రిలో ఘనంగా గంగ జాతర



చౌడేపల్లి జూన్ 18 మనం న్యూస్: మండలంలోని పంచాయతీ కేంద్రం పెద్ద కొండామర్రిలో బుధవారం గంగ జాతరను ఘనంగా నిర్వహించారు గ్రామంలోని మూడు ప్రాంతాల్లో గల గ్రామదేవతలకు విశేష పూజలు నిర్వహించారు నడివీధి గంగమ్మకు వివిధ పుష్పాలతో దివ్యాంగ సుందరంగా అలంకరణ చేశారు రాత్రంతా మహిళలు పిండి దీపాలతో మూడు గంగమ్మలను ఆరాధించారు గ్రామం విడిచి ఇతర ప్రాంతాలకు వెళ్లి వచ్చిన వారితో కిక్కిరిసిపోయింది గంగమ్మ జాతర సందర్భంగా ప్రధాన కూడలిలో మిరిమిట్లు కొలిపే విద్యుత్ దీపాలతో అలంకరించబడింది ఈ సందర్భంగా పలువురు యువతీ యువకులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# ఆండారెడ్డిపల్లి మాతమ్మ జాతరకు పదివేలు విరాళం అందించిన శ్రీ ఇండస్ట్రీస్ అధినేత ఎం. ఈశ్వర్ నాయుడు



బంగారుపాలెం జూన్ 18 మనం: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండలం తగ్గువారి పల్లి పంచాయతీ ఆండారెడ్డిపల్లి గ్రామంలోని మాతమ్మ జాతరకు శ్రీ ఇండస్ట్రీస్ అధినేత ఈశ్వర్ నాయుడు బుధవారం పదివేలు రూపాయలు విరాళంగా అందించారు. ప్రతి సంవత్సరం ఇదేవిధంగా మాతమ్మ జాతరకు విరాళం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,బుజ్జి నాయుడు, నరేష్, పాల్గొన్నారు.

# గంగమ్మకు మంగళసూత్రం అందజేసిన పూర్ణోదయ దంపతులు



శ్రీకాళహస్తి జూన్ 18 మనం న్యూస్: పట్టణంలోని పానగల్ ప్రాంతంలో జరుగుతున్న గంగమ్మ జాతర సందర్భంగా పానగల్ వాస్తవ్యులు పూర్ణోదయ దంపతులు గంగమ్మ అమ్మవారికి పది గ్రాముల మంగళసూత్రం (తాళిబొట్టు) నువ్వు ఆలయ నిర్వహణకు బుధవారం అందజేశారు అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ కమిటీ అమ్మవారి పసుపు కుంకుమ పూలు అందజేశారు

# ఆరోగ్యానికి.. జీవన విధానానికి యోగా గొప్ప ఆయుధం

## యోగా సభలో విశ్వం ప్రభాకర్ రెడ్డి



కురబలకోట, జూన్ 18, మనం న్యూస్: అలవాట్లు మారితే జీవితమే మారిపోతుందని ఆరోగ్య సమస్యల నియంత్రణకు, జ్ఞాపకశక్తి ఏకాగ్రతకు యోగా మహత్తర ఆయుధంగా పనిచేస్తుందని మండలంలోని అంగళ్లులోని విశ్వం విద్యా సంస్థల చైర్మన్ ఎం. ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సీబీఎస్సీ స్కూల్లో ప్రపంచ యోగాడేని పురస్కరించుకుని విద్యార్థులు, అధ్యాపకులచే యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ యోగా మానసిక, శారీరక ఆరోగ్యాన్ని ఇస్తుందన్నారు. చిన్నప్పటి నుండే మంచి అలవాట్లు అలవర్చుకుంటే భవిష్యత్ జీవితం బాగుంటుందన్నారు. రోజు వారి చర్యలు, ఆలోచనా విదానం. మానసిక స్థితి అలవాట్ల ప్రభావానికి లోబడి ఉంటాయన్నారు. యోగాతో శారీరక, మానసిక – ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. వత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. జ్ఞాపక శక్తి. ఏకాగ్రతకు ఉపకరిస్తుందన్నారు. ఇది జీవితంలో భాగం కావాలన్నారు.

# స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం లో తిరుపతి దేవదాయ శాఖ ఆర్ జె సి చంద్రశేఖర్ ఆజాద్.



చిత్తూరు జిల్లా/ కాణిపాకం మనం న్యూస్ జూన్ 18: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నందు భక్తులకు వసుతి మౌలిక సదుపాయాలపై పరిశీలించిన తిరుపతి దేవదాయ శాఖ ఆర్.జె.సి చంద్రశేఖర్ ఆజాద్ , దేవస్థానము ఈ.వో శ్రీ పెంచల కిషోర్ తో కలిసి శ్రీ స్వామివారి దర్శనార్థమై విచ్చేయు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లపై పరిశీలించడం జరిగింది. క్యూలైన్లు, లడ్డు పోటు, పడితరం స్టోర్, అన్నదానం, సీసీ కెమెరాలు రూమ్ నందు పరిశీలించడం జరిగింది. తరువాత ఈ.వో కార్యాలయం మీటింగ్ హాలు నందు జిల్లాలోని వివిధ చిన్న దేవాలయాలు విచ్చేసిన ఈ.వో లు, అధికారులతో మౌలిక సదుపాయాలపై సమావేశం నిర్వహించి ఆలయాలకు విచ్చేయు భక్తులకు సౌకర్యాలపై వివిధ సూచనలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఏ.సీ చిట్టెమ్మ, ఏఈఓ లు కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, హరి మాధవరెడ్డి, ప్రసాద్, ధనంజయ, సూపర్డెంట్లు, వివిధ దేవాలయల ఈవోలు, తదితరులు పాల్గొన్నారు.